ఋణగ్రహీతలు: శ్రీ యాసరపు వెంకటరావు (మరణించినారు) తండ్రి: యాసరపు చిన్నారావు, డో.నెం. 41-6-4/3, పూసర్లవారి వీధి, బుడంపేట, కాకినాడ-533001. **1) శ్రీమతి కిలపర్తి వీర వెంకట ప్రశాంతి** (శ్రీ యాసరపు వెంకటరావు వారి యొక్క చట్టబద్ధ వారసురాలు) భర్త: కిలపర్తి రమణమూర్తి, డో.నె. 3-86/ఇ, 503, భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్స్, జేఎన్‌టీయూ రగ్గర, కూకట్‌పల్లి, నిజాంపేట్, కేపీ రంగారెడ్డి జిల్లా, తెలంగాణ -500090 **2) శ్రీ యాసరపు పరిత** (శ్రీ యాసరపు వెంకటరావు వారి యొక్క చట్టబద్ధ వారసురాలు) తండ్రి: శ్రీ యాసరపు వెంకటరావు, డో.నెం. 41-6-4/3, పూసర్లవారి వీధి, బుడంపేట, కాకినాడ-533001. **3) శ్రీ యాసరపు లక్ష్మి ప్రసన్న** (చట్టబద్ధ వారసురాలు మరియు భాతా నెం. 37308445193కు సహ ఋణగ్రహీత) కేరాఫ్ చంద్రశేఖర్ కొండూర్, 1/167, పోస్ట్ ఆఫీస్ వీధి, రేషన్ షాప్ దగ్గర, వీటీపీ: తిమ్మభూపాలపురం, పీఓ:తిమ్మభూపాలపురం, ఉత్తుకొట్టాట్ ఉప జిల్లా, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు-602023.

లోన్ భాతా నెంబర్లు: హోమ్ టాప్ అప్ లోన్ అకౌంట్ నెం. 37308445199.

బ్రాంచి: కాకినాడ మెయిన్ బ్రాంచి, కాకినాడ.

చెల్లించవలసిన మొత్తం బకాయి: హోమ్ టాప్ అప్ లోన్ అకౌంట్ నెం. 37308445199 అకౌంట్‌కు చెందిన తేది 09-09-2024 నాటికి రూ.7,87,398.00 (అక్షరాల ఏడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం జమకూడు భవిష్య వడ్డీ మరియు తదుపరి ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు, మొదలగునవి.

డిమాండ్ నోటీసు తేది: 09-09-2024 **NPA తేది: 17-04-2024**

బ్యాంక్ వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 13023, తేది. 03-11-2005 ప్రకారం శ్రీ యాసరపు వెంకటరావు గారి కుమారుడు శ్రీ యాసరపు చిన్నారావుగారికి చెందిన తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రీ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ మండలం, సత్యప్రసన్న నగర్‌లో చేరిన టీయస్ నెం. 1501 మరియు టీయస్ నెం. 2-30/1503, పాత వార్డు నెం.13, ప్రస్తుత వార్డు నెం.14, బ్లాక్ నెం.14, ఎం.సి.నెం.13/4330 డో.నెం. 14-8-1బి గా గల పడమరవైపు మధ్యలో 1190.80చ.గ. లేదా 995.58 చ.మీ. ఖాళీ ఇంటి స్థలమునకు **హద్దులు. తూర్పు:** ఇతరులకు చెందిన ఇల్లు మరియు స్థలం -163-00", **పడమర:** ద్వారంపూడి భాస్కరరెడ్డిగారు మరియు ఇతరులు అమ్మిన స్థలం మరియు ఇటువైపు భాస్కర రెడ్డిగారు నిర్మించదలచిన ప్రహారీ గోడ-163-00", **ఉత్తరం:** మున్సిపాలిటీ రోడ్డు -59-00', **దక్షిణం:** సత్తి వెంకట రామకృష్ణా రెడ్డి గారికి చెందిన స్థలం -72-06"

పైన తెలిపిన హద్దుల మధ్యస్థ స్థలము 1190.80చ.గ.నందు అవిభాజ్య, అనిర్దిష్ట భాగము 29 చ.గ.లు, అందుగల నివాస యోగ్యమైన ఫస్ట్ ఫ్లోర్ నందలి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. ఏ5, మొత్తం నిర్మాణ స్థలం 950 చ.అ. అన్ని వీటి మార్గాలు, ఉమ్మడి దారులు, అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా.

పైన ఉదహరించిన పేరుగల ఋణగ్రహీత **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ జిల్లా** వారి నుంచి హౌసింగ్ లోన్/ బిల్డ్ లోన్ పొందియున్నారు. హామీలు/స్థిరాస్తులు తనఖాపై హామీదారులు పూచీకత్తుసనుసరించి పైన పేర్కొన్న ఋణగ్రహీతకు ఋణం ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న ఋణగ్రహీత బ్యాంకు షరతులు, నిబంధనలను అనుసరించి ఋణము పొందియున్నారు. మరియు సదరు ఋణగ్రహీత సక్రమంగా ఋణము చెల్లించనందున, వారిభాతాను NPAగా రిజర్వు బ్యాంకు అదేకాలనునుసరించి పరిగణించడమైనది. SARFAESI ACT క్రింద జారీ చేయబడిన ఈ నోటీసు ఋణగ్రహీత చిరునామా సక్రమంగా లేనందువల్లను లేక వారు ప్రస్తుత చిరునామాలో లేనందువల్లను లేక ఎలాంటి సమాధానం మీ నుండి అందలేని కారణంగా లేక మీకు పంపబడిన డిమాండు నోటీసును వెనక్కి త్రిప్పిపంపుట వలన ఈ నోటీసు ప్రచురితమైన తేది మొదలుకొని 60 రోజుల వ్యవధిలోగా ఋణగ్రహీత పైన పేర్కొన్న చెల్లించవలసిన అసలు+వడ్డీ (అంగీకరించిన వడ్డీరేటు) మరియు ఇతరత్రా ఖర్చులు, మీ కారణంగా బ్యాంకుకు సంబంధించిన ఖర్చులు అన్నిటినీ అడా పైసలతో సహా బ్యాంకుకు చెల్లించవలెను. లేని పక్షంలో వసూళ్ల నిమిత్తం ఋణగ్రహీతపై SARFAESI ACT క్రింద తగు చర్యలు తీసుకొనబడతాయి.

తేది : 28-09-2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : కాకినాడ. **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కుంచె.. అందాలు రంగరించె..

ప్రకృతి రమణీయత.. పల్లె పడుచు అందాలు.. గ్రామీణుల జీవన సౌందర్యం.. సంస్కృతి, సంపద్రాయాలను ఆ కళాకారుల చిత్రాల ద్వారా మనోహరంగా ఆవిష్కరించారు. ఒక్కో చిత్రం చూస్తుంటే.. ఆ అంశానికి సంబంధించిన విషయాలు దృశ్య రూపంలో కళ్ల ముందు ఆవిష్కృతమవుతాయి. అలాంటి పదుల సంఖ్యలో చిత్రరాజాలు ఒకే చోట కొలువుదీరాయి. వీక్షకులకు కనువిందు చేశాయి. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కాకినాడ ఎల్‌బీ. నగర్‌లోని ఓ పాఠశాల ఆడిటోరియంలో ఆకొండి అంజి జాతీయ స్థాయి చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు సహజ రంగులు, ప్రకృతిలో లభించే ఆకులు, కూరగాయలు, అగ్రి, వాటర్ కలర్స్ తోపాటు, పేపర్ ఆర్ట్‌తో చేసిన చిత్రాలను ప్రదర్శించారు. సహజమైన రంగులతో ప్రకృతి చిత్రాలను కాన్వాసుపై సృష్టించిన తీరు ఆకట్టుకుంది.

ప్రదర్శనలో చిత్రాలను ఆసక్తిగా తిలకిస్తున్న బాలిక



వివిధ రాష్ట్రాల సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కాకినాడకు చెందిన రజని వేసిన చిత్రం



అవ్వ తలలో పేలు చూస్తున్న గ్రామీణ మహిళ (కె.మహేష్-భీమవరం)

కాబోయే అమ్మ.. ఆకలితో ఉండకూడదమ్మ..

పెద్దాపురం, న్యూస్‌టుడే: కడుపులో నలుసు పడిందని తెలిసిన నాటి నుంచి కాబోయే అమ్మను కుటుంబంలో ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. కాలు కింద పెట్టనీయకుండా అన్నీ సమకూర్చుతారు. నెలలు నిండుతున్నకొద్దీ పుట్టబోయే బిడ్డపై దృష్టిపెడతారు. ఇవన్నీ కలవారింట్లో సాధారణమే. మరి పేద గర్భిణుల పరిస్థితి ఏంటి..? వారికి పౌష్టికాహారం అందడమే గగనం. నెల వారీ వైద్య పరీక్షలు, మందులు తీసుకోవడం అన్నీ ఖర్చుతో కూడినవే. అలాంటి పేద కుటుంబాల్లోని గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని మన పెద్దాపురం గ్రూపు స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకొచ్చింది. ప్రతి బుధవారం వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి దూరప్రాంతాల నుంచి వచ్చే గర్భిణులు ఆకలితో అలమటించకుండా వారికి వారం.. వారం పౌష్టికాహారం అందిస్తున్నారు. సభ్యులంతా కొంతనగదు వేసుకుని, దాతల సహకారంతో మరికొంత సేకరించి గర్భిణుల ఆకలి తీరుస్తున్నారు. సేవా సంస్థ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి జగ్గంపేట కాట్రావులపల్లి, ఏలేశ్వరం, పెద్దాపురం నుంచి వైద్య, రక్త పరీక్షలకు 300 మంది వరకు వస్తుంటారు. వీరికి ఆ రోజు మధ్యాహ్నం 'మాతృత్వం' పేరుతో అన్నదానం చేస్తున్నామని చెప్పారు. గర్భిణులు 200 మంది, వారితో పాటు సహాయకులుగా వచ్చే మరో 80 మందికి దాతల సహకారంతో పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇప్పటివరకు 26 వారాలుగా గర్భిణుల ఆకలిని తీర్చుతున్నాం. ప్రత్యేకంగా పరిశుభ్రమైన వంటగదిని ఏర్పాటు చేసి అక్కడే వడ్డిస్తున్నాం. పప్పు, కూరగాయలు, మిఠాయి, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో రుచికరమైన భోజనం వడ్డిస్తున్నాం. పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతరత్రా ముఖ్య దినాలకు దాతలు సహకారం అందిస్తున్నారని చెప్పారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న దాతలు

తప్పుడు ధ్రువపత్రాలతో ఆడించారు

తూ.గో.జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ప్రతినిధుల ఆరోపణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు టి.చెంగల్రాయనాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తమ స్వార్థ ప్రయోజనాలకు బాస్కెట్‌బాల్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని అదే సంఘానికి(రి.నెం.1299/94) చెందిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రామచంద్రపురం మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎన్‌వీవీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, వి.పురుషోత్తమరావు, అసోసియేట్ సెక్రటరీ బి.కృష్ణారావు ఆరోపించారు. రామచంద్రపురంలోని సమావేశంలో వారు మాట్లాడారు. వెల్ల, తాళ్లపాలెం సచివాలయాల అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ వయసు ధ్రువీకరణ పత్రాలతో 17 మంది క్రీడాకారులను ఆడించారన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి.. రాష్ట్ర క్రీడా మండలి వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ, అధ్యక్ష, కార్యదర్శులకు 2019, 2020లో పలుమార్లు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినా రాష్ట్ర సంఘం ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి మద్దతు ఉండటంతో శాప్ చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 20 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చిందన్నారు. 2022 డిసెంబరులో జరిగిన జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు అనర్హులను ఎంపిక చేశారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. అర్హులకు అవకాశం ఇవ్వాలని ఉత్తర్వు ఇచ్చిందన్నారు. జిల్లా సంఘం అమలాపురంలో 2018 ఏప్రిల్ 15న నిర్వహించిన నాలుగో అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు శాప్ ముందస్తుగా ఇచ్చిన రూ.1.25 లక్షలను చక్రవర్తి డ్రా చేశారని ఆరోపించారు. 2022-23లో రాష్ట్ర సంఘం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులు పొందిన ధ్రువపత్రాలు స్పోర్ట్స్ కోటాకు వర్తించవన్నారు.

అవన్నీ అవాస్తవాలు: ఈ ఆరోపణలపై రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తిని వివరణ కోరగా, అవన్నీ తప్పుడు ఆరోపణలన్నారు. రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏపీ టైలర్స్ సమాఖ్య ఏర్పాటుకు తీర్మానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం అన్నపూర్ణమ్మపేట నాయీబ్రాహ్మణ అసోసియేషన్ హాల్లో ఏపీ టైలర్స్ సొసైటీల సమాఖ్య సమావేశం ఆదివారం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరై రాష్ట్ర నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పోగులపల్లి మల్లికార్జునరావు (ఒంగోలు), కార్యదర్శిగా డి.ఎన్.ఎస్.సుబ్రహ్మణ్యం(కాకినాడ), కోశాధికారిగా బసవ దుర్గారావు(విజయవాడ)లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుందని, ఫెడరేషన్ ఏర్పాటు కోసం సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు సభ్యులు చెప్పారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే విధంగా నాయకత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 206 సొసైటీ సభ్యులు హాజరయ్యారు.

సామాజిక బాధ్యతతో కవితా ప్రక్రియకు వన్నె

కాజులూరు, న్యూస్‌టుడే: కేంద్ర సాహిత్య అకాడమీ, ఆంధ్ర కుటీరం (పల్లిపాలెం) సంయుక్త నిర్వహణలో ప్రసిద్ధ కవి, రచయిత మధునాపంతుల సత్యనారాయణమూర్తి కవితా పఠనం పల్లిపాలెం గ్రామంలోని కామరాజు కళాక్షేత్రంలో ఆదివారం ఉత్సాహంగా సాగింది. కవిసంధి సభకు ఆంధ్ర కుటీరం కార్యదర్శి ఎంవి.చలపతి స్వాగతం పలికారు. సత్యనారాయణ మూర్తి, ప్రేక్షకులతో తెలుగు కవిత్వం, తీరుతెన్నెలు, స్వీయకవిత్వం, తనకు ప్రేరణ ఇచ్చిన అంశాలు తదితర విషయాలపై వివరించారు. కవి సామాజిక బాధ్యతతో కవితా పక్రియకు వన్నె తేవాలన్నారు. యువతరం కవులు, రచయితలు తమ పూర్వీకుల సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని, తద్వారా మంచి సాహిత్యాన్ని సృష్టించ గలరని తెలిపారు. ఈ కవిసంధి సభ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యుడు చింతకింది శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. రచయితలు దాట్ల దేవదానం రాజు, అవధానుల మణిబాబు, సహకవులు, కథకులు పాల్గొన్నారు

కవిసంధి సభలో సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరావు

గాడిమొగ రాధాకృష్ణ మందిరం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఆబాల గోపాలం.. ఆనంద సాగరం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగలో రాధా కృష్ణ మందిర వార్షికోత్సవం అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. గురుపూజ, శీలభక్తి వేదాంతస్వామి ప్రభుపాదుల వ్యాస పూజ, రాధాకృష్ణులకు పుష్పాభిషేకం చేశారు. ఇస్కాన్ కాకినాడ మందిరం సమన్వయకర్త అనంత శేషదాస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భగవద్గీత ప్రవచనం-హరినామ వైభవం విశిష్టతను వివరించారు. పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఉదయలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. కృష్ణుడు, గోపికల వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక, సామాజిక సేవా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. మదన్‌మోహన్ నాటక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అన్నసమారాధన జరిగింది. డాక్టర్ సంగాడి పూసలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాపుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాపుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యమని జాతీయ కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళీకృష్ణనాయుడు పేర్కొన్నారు. ఆదివారం వెంకన్నబాబు కల్యాణ మండపంలో జాతీయ కాపు సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల కాలంలో కాపుల అభివృద్ధికి ఎందరో నేతలు కృషి చేశారన్నారు. వారి పోరాటాలతోనే కాపులకు ప్రాధాన్యం లభించిందన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం కాపు రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కలుపుకొని కాపులు ఎన్డీయే కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారని అన్నారు. పవన్‌కల్యాణ్ ద్వారా ఇది సాధ్యమైందన్నారు. డీకే చైతన్య, తుమ్మల పద్మజ, ముత్యాల రామదాసు, తిరగటి పండు, కేవీ రత్నాలు, సుంకర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణనాయుడు

రూ.3.80 లక్షల విలువైన ఆభరణాల చోరీ

సామర్లకోట, న్యూస్‌టుడే: పట్టపగలే దుండగులు చోరీకి పాల్పడిన ఘటన సామర్లకోట మండలం వేట్ల పాలెంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామంలో గుర్రం సాయి బాబా బేతాళుని ఆలయ సమీపంలో ఉంటున్నారు. అతని భార్యతో కలిసి ఆదివారం మధ్యాహ్నం పక్క వీధిలో బంధువుల ఇంటికి పరామర్శకు వెళ్లారు. తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా బీరువాలో ఉంచిన 190 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వీటి విలువ రూ.3.80 లక్షలు ఉంటుందని.. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. ఇంటికి తాళాలు వేసుకుని ఊరు వెళుతున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ కృష్ణభవాన్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	12,000
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-17,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	116-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ఏలేరు కాలువలో వృద్ధుడి గల్లంతు

కిర్లంపూడి: కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో ఏలేరు ప్రధాన కాలువలో కోలా సత్యనారాయణ(61) బహిర్భూమికి వెళ్లి కాలువలో దిగి వరద ఉద్ధృతికి గల్లంతు అయినట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. వివరాలివీ.. సత్యనారాయణ ఆదివారం సాయంత్రం ఏలేరు ప్రధాన కాలువలోకి దిగగా కొట్టుక పోయినట్లు స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడున్నవారు, గ్రామస్థులు గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. విషయం తెలియడంతో ఎస్సై సతీష్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన సూర్యనారాయణకు భార్య సూర్యకుమారి, కుమారుడు నాగార్జున, కుమార్తె ఉన్నారు. నాగార్జున ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. బార్యాభర్త కపుల్స్ కా॥ భర్త, మగ పేషెంట్‌కి సేవ. భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥), జీ: 28-32 వేలు+ రూం ఫ్రీ. ✆ 9849053822.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F, 1st Floor అమ్మకమునకు కలదు. Contact No.94410 37735.

త్రిక్షేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు పర్మనెంట్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443.

JOBS

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. ఫూమ్, ఫుడ్ ఐస్ పాన్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075.

VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. అమెరికాలోని అట్లాంటాలో పనిచేయుటకు బాదర బందీలేని వారు కావలెను. 93464 41024.

రాజమండ్రిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు ★ రికవరీ మేనేజర్స్ కావలెను. జీతం: 18,000/- + TA - DA ఇవ్వబడును. ఆదివారం కూడా ఇవ్ Day వర్క్ చెయ్యాలి. ✆ 81870 83218.

కాకినాడ Foton Doors కంపెనీ నందు పనిచేయుటకు Marketing Executives (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి. Contact: 88826 56789.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-35 పైగా
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండే ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(6వ పేజీ తరువాయి)

NOTE: Any Person who makes a statement or declaration which is false and which the either knows or believes to be false or does not believe to be true is punishable under section 31 of the Representation of the People Act, 1950

గమనిక: ఎవరైనా వ్యక్తి తెలిసి లేదా అబద్ధమని విశ్వసించినా లేదా వాస్తవం కాదని నమ్మి తప్పుడు డిక్లరేషన్ లేదా ప్రకటన ఇచ్చినట్లయితే, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 31వ విభాగం క్రింద శిక్షార్హుడు

*Strike off the paragraph not applicable
పర్తింపని పేరాగ్రాఫ్‌ను కొట్టివేయండి

**Strike off the inappropriate alternative
అనవసర ప్రత్యామ్నాయాన్ని కొట్టివేయండి

Intimation of action taken తీసుకున్న చర్య వివరాలు

The application in Form 18 of Shri/Smt/Kumari.....
address..... has been
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా..... నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తును
(a) accepted and the name of Shri/Smt/Kumari..... has been registered at Serial No..... in Part No.....
(ఎ) అంగీకరించి శ్రీ/శ్రీమతి/కుమారి..... పేరును..... భాగం..... వరుస..... నెంబరులో నమోదు చేయడమైనది
(b) rejected for the reason.....
(బి)..... కారణం వల్ల తిరస్కరించడమైనది

Date.....
తేది:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....
.....

.....(Perforation) వరుసగా రంధ్రాలు చేయాలి.....

Receipt for Application దరఖాస్తుకు రశీదు

Received the application in Form 18 of Shri/Smt/Kumari *.....
address*.....
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా.....
నుండి నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తు అందింది.

Date .....
తేది:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....
.....

*To be filled in by the applicant
దరఖాస్తుదారు పూరించాలి

THIRD SCHEDULE

FORMAT

Certificate issued to a Graduate employee by the Gazetted head of office regarding his educational qualification

Certified on the basis of entries in Government records in my custody that Shri / Kumari / Smt. _____ (here give name in full) Son / Daughter / Wife of _____ who is employed in this office as _____ has passed _____ (Here mention the particulars of the degree / diploma examination) from _____ (Here mention the name of the University/Board) in the year _____

Place: _____
Date : _____

(Signature of Head of Office)
(To be signed by a Gazetted Officer)

SCHEDULE

S.No.	Activities	Period/Date
1	Issued of Public Notice under Rule 31(3) of the Registration of Electors rules, 1960	30-09-2024 (Monday)
2	First re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration Electors Rules, 1960	16-10-2024 (Wednesday)
3	Second re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registraion of Electors Rules, 1960	25-10-2024 (Friday)
4	Last date of receipt of appliccations in Form-18 or 19 as the case may be	06-11-2024 (Wednesday)
5	Period for the preparation of manuscripts and printing of Draft Electoral Rolls	20-11-2024 (Wednesday)
6	Draft Publication of Electoral

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా - 30, వంకాయలు - 38, 40, 58, బెండకాయలు - 36, పచ్చిమిర్చి - 28, 32, కాకరకాయ - 34, బీర - 35, 42, కాలీఫ్లవర్ - 20, 25, క్యాబేజీ - 34, క్యారెట్ - 36, 38, దొండకాయలు - 36, బంగాళాదుంపలు - 30, 36, ఉల్లి - 52, 56, గోరుచిక్కుళ్లు - 28, దోసకాయలు - 34, ఆనబకాయ - 25, 27, పొట్లకాయ - 18, 20, అరటికాయ - 6, 7, చిక్కుళ్లు - 76, 82, చేమదుంపలు - 40, 48, మునగకాడలు - 10, 14, బీట్‌రూట్ - 32, కీరదోస - 32, బీన్స్‌కాయలు - 80, అల్లం - 50, క్యాప్సికం - 64, బొబ్బర్లు - 54, చిలకడదుంపలు - 54, మామిడికాయ - 15, 20, నిమ్మకాయలు(డజన్) - 36,54.

నగరంలో సినిమాలు ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్– దేవర పార్ట్ 1, సత్య సుందరం, 35, దేవీ మల్టీప్లెక్స్ 4 స్క్రీన్– దేవర పార్ట్ 1, సత్యం సుందరం, 35, లక్ష్మీ– దేవర పార్ట్ 1, సత్యగౌరి– దేవర పార్ట్ 1, తిరుమల – దేవర పార్ట్ 1, సిఅండ్‌సీ 1– మత్తువదలరా 2, సీఅండ్‌సీ 2– దేవర పార్ట్ 1, శ్రీప్రియ – ఆయ్, పద్మప్రియ– దేవర పార్ట్ 1, సూర్య1 (వాకలపూడి) – దేవర పార్ట్ 1, సూర్య 2– దేవర పార్ట్ 1, , శ్రీశ్రీనివాస(వేళంగి)– దేవర పార్ట్ 1. -న్యూస్‌టుడే, గాంధీనగర్

ఇదేనా స్వచ్ఛత..?

పాత మున్సిపల్ అతిథి గృహం ప్రాంగణంలో ఇదీ పరిస్థితి

జిల్లాలో ఒకవైపు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. మరోవైపు ప్రధాన ప్రాంతాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కలెక్టరేట్‌కు ఆనుకుని ఉన్న పాత మున్సిపల్ అతిథి గృహం, ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న జడ్పీ వందేళ్ల స్థూపం ప్రాంగణాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. ఇప్పటి వరకు కలెక్టరేట్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టలేదు. కలెక్టరేట్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో విష జంతువులు సంచరిస్తున్నాయి. కలెక్టరేట్‌లోనూ పాముల సంచారం పెరిగింది. ఇక్కడకు నిత్యం పలువురు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం జిల్లా కేంద్రంలోనే అమలు కాకపోవడంపై పలువురు పర్యావరణ నిపుణులు పెదవి విరుస్తున్నారు. అక్టోబరు 2 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎంహెచ్‌వో డి.పృథ్వీచరణ్ దృష్టికి తీసుకువెళ్లగా.. కార్యాలయాల వారీగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయి. కలెక్టరేట్, ఇతర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. **-న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్**

శివా.. శుభ్రత వరమియ్యవా..!

కోనేటిలో పేరుకుపోయిన చెత్త

జిల్లాలో ప్రముఖ ఆలయం.. ఎదురుగా అందమైన కోనేరు. అందులో తపస్సు చేసుకుంటున్నట్లున్న శివుడి విగ్రహం పరవశించిపోయేలా కనిపిస్తుంది. కోనేరు మాత్రం అధ్వానంగా మారింది. నగరంలోని సూర్యారావు పేటలోని బాలాత్రిపుర సుందరి ఆలయం ఎదురుగా ఉన్న కోనేరంతా చెత్త, మద్యం సీసాలతో నిండిపోయింది. కోనేరు దుర్గంధ భరితంగా ఉంది. 1960లో వైండా శ్రీరామకృష్ణయ్య అమ్మవారి ఆలయం ఎదురుగా చెరువును తవ్వించారు. అనంతరం దీనిని శ్రామిక పుష్కరిణిగా తీర్చిదిద్దారు. తర్వాత రూ. 35 లక్షలు మున్సిపల్ నిధులు ఖర్చుచేసి దీపాలు, నడకదారి వంటివి ఏర్పాటు చేశారు. అనంతరం దీనిని త్రిపుర సుందరి కోనేరుగా మార్చారు. దీనిని నిర్వహణను

శివుని విగ్రహం

చెరువులో గట్టుపై ఇలా..

ఇటు దేవాదాయ శాఖ, అటు నగర పాలక సంస్థ పట్టించుకోవడం లేదు. పుష్కరిణి చుట్టూ ఉన్న దేవతా విగ్రహాలన్నీ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చెత్త మధ్య దర్శనమిస్తున్నాయి. త్వరలో శరన్నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుష్కరిణిని బాగు చేయించాలని భక్తులు, నగర వాసులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గాంధీనగర్**

ఫులే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు

విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడదాం

గాంధీనగర్: జ్యోతీబాపులే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడదామని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు అన్నారు. ఆదివారం జగన్నాథపురంలోని బీసీ, ఎస్సీ పురుషుల హాస్టల్ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి భీమశంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి సిద్ధు, హాస్టల్ వార్డెన్‌లు ఎం.ప్రసాదబాబు, వర్మ తదితరులు ఫులే చిత్రపటానికి నివాళులర్పించారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వికాసం

గాంధీనగర్, న్యూస్‌టుడే: బాలబాలికలు పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలరని గాంధీనగర్ శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నిర్వహించిన 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా హాజరైన విద్యార్థులచే బాల సాహిత్యం పుస్తకాలను చదివించారు.

నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలకు సమాయత్తం

మాట్లాడుతున్న రామ్మోహన్, చిత్రంలో ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్: ఏపీ నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని ఏపీఎన్‌జీజీవో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ పిలుపు నిచ్చారు. త్వరలో పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు, హెడ్ నర్సులు సభ్యులుగా ఉన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలపై ఆదివారం కాకినాడలోని ఏపీఎన్‌జీజీవో భవన్‌లో ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేలా, ఒకేతాటిపై ఉండి బలమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఏపీఎన్‌జీజీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ప్రతినిధులు పాలపర్తి మూర్తిబాబు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, సరెళ్ల చంద్రరావు, వై.పద్మమీనాక్షి, నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెండి కిరీటం, సర్పం అందజేత

వెండి కిరీటం, సర్పం బహూకరణ

గాంధీనగర్: నగరంలోని బాలాత్రిపుర సుందరి అమ్మవారికి కాకినాడకు చెందిన బొలిశెట్టి సతీష్, అనూష దంపతులు రెండు కిలోల ఐదు గ్రాముల బరువుగల వెండి కిరీటం, సర్పాలను అందజేశారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గ్రంధి బాబ్జీలకు వీటిని అందించారు.

హాకీ ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శిగా రవిరాజు

మసీదుసెంటర్(కాకినాడ): హాకీ ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శిగా వి.రవిరాజు ఎన్నికయ్యారు. ఆదివారం గుంటూరులో సంఘ ఎన్నికలు నిర్వహించారు. ఆయన కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పీడీగా, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సంఘ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కాకినాడ డీఎస్ఏ డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్, హాకీ సంఘ సభ్యులు, జిల్లా ఒలంపిక్స్ సంఘ సభ్యులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు రవిరాజుకు అభినందనలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలోనే వాహనదారుల సంక్షేమం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సరకు రవాణాపై ఆధారపడే లోడు వాహన యజమానులు, కార్మికుల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (టీఎన్‌టీయూసీ) జిల్లా అధ్యక్షుడు గదుల సాయిబాబు అన్నారు. ది కాకినాడ మినీ లారీ, వేన్, గూడ్స్, యజమానుల సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఆ సంఘీయులు శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జగన్నాథపురంలోని సంఘ కార్యాలయంలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చొక్కా నానాజీ, కార్యదర్శి పిల్లి రాముడు, కోశాధికారి గరగ వీరకుమార్, ఉపాధ్యక్షుడు పరిమి రామారావు (రాజా), సంయుక్త కార్యదర్శి బందం బాబు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా యువతుల నూతన కమిటీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా యువతుల కమిటీ ఎంపిక ఆదివారం జగన్నాథపురంలో జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగాసూరిబాబుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ కన్వీనర్‌గా జి.చిన్ని, కోకన్వీనర్లుగా అమృత, బిందు, కావ్యలు ఎంపికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా హేమ, మంజుల, మల్లేశ్వరి, శివమణి, హేమలు నియమితులయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమస్యలపై కమిటీ కృషి చేస్తుందన్నారు.

నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు

వరద బాధితులకు రూ.1.50 లక్షల విరాళం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి పైడా వెంకట నారాయణ, సుశీలమ్మ ట్రస్ట్ తరపున రూ.లక్ష సాయం అందించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. మరో రూ.50వేలు పైడా చలమయ్య కల్యాణ మండపం, సత్రం తరపున అందించినట్లు ట్రస్టీలు పైడా వెంకటేశ్వరరావు, డా.పైడా రామకృష్ణ, వెంకట నారాయణ, శ్రీనివాస రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు చెక్కులను అందించామన్నారు.

సమాజ స్థాపనకు అవిరళ కృషి

సాంబమూర్తినగర్: బ్రహ్మ ధ్యాన సత్సంగ్ ఆధ్వర్యంలో రాజా రామ్మోహన్‌రాయ్ వర్ధంతి, రఘుపతి వెంకటరత్నం నాయుడు జయంతి సందర్భంగా సంఘ సంస్కర్తల సంస్మరణ సభను స్థానిక గాంధీభవన్‌లో ఆదివారం నిర్వహించారు. రామ్మోహన్‌రాయ్ సమాజానికి చేసిన సేవలను బ్రహ్మ ధ్యాన సత్సంగ్ వ్యవస్థాపకులు అరవ మణికంఠ వివరించారు. ఆపుపాటి వీరబాబు, పీవీ నరసింహారావు, అడబాల లక్ష్మీసౌజన్య, పావని, మ.మహేష్, సుధీర్, సాయి, బ్రహ్మ సమాజం కార్యదర్శి డా.పవన్‌కుమార్, నూకరాజు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర @2047 పోటీల విజేతల ఎంపిక

కాకినాడ నగరం: గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయిలో స్వర్ణాంధ్ర జీ2047 పేరిట వివిధ కేటగిరీల్లో పోటీలను నిర్వహించారు. జాతీయ సమైక్యత, పర్యావరణ, భూగర్భ జలాల సంరక్షణ తదితర అంశాలపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. 21 మండలాల నుంచి 9, 10 తరగతులకు చెందిన 250 మందికి పైగా పాల్గొన్నారు. పోటీలలో విజేతలను డీఈవో పి.రమేష్ ఆదివారం ప్రకటించారు. వీరికి త్వరలో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని డీఈవో తెలిపారు.

జ్ఞాపిక అందిస్తున్న సంఘ ప్రతినిధులు

ఎమ్మెల్యేను సత్కరించిన పూర్వ విద్యార్థులు

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీని ఐడియల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు ఆదివారం సత్కరించారు. స్థానిక గొడారిగుంటలోని ఆయన నివాసంలో వీరు నానాజీని కలిసి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. దామెర మురళి, వర్మ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

కాకినాడ కలెక్టరేట్: నగరపాలక సంస్థ పరిధిలో సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ భావన తెలిపారు. 0884-2357800 నంబరుకు ఫోను చేసి సమస్యలు తెలపవచ్చునన్నారు. 10.30 గంటల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

గాంధీనగర్: విశ్వహిందూ పరిషత్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడాలని కోరుతూ సోమవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆర్.రవిశంకర్ పట్నాయక్ తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు.

చిన్నారులకు పండ్లు పంపిణీ

సాంబమూర్తినగర్: ఆర్పీఎఫ్ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా కాకినాడ రైల్వే రక్షణ దళం(ఆర్పీఎఫ్) సీఐ కొండయ్య, సిబ్బంది ఆదివారం నగరంలోని పరివర్తన హోమ్‌ను సందర్శించారు. హోమ్ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, శీతలపానీయాలు అందజేశారు. ఆర్పీఎఫ్ ఏఎస్ఐ శివశంకర్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాచీన సాహిత్యాన్ని కాపాడుకోవాలి

కాకినాడ నగరం: ప్రాచీన సాహిత్యాన్ని కాపాడుకోవాలని సాహిత్య, సాంస్కృతిక, కళారంగాల ప్రోత్సాహక వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి చంద్రశేఖరరావు అన్నారు. విద్యుత్తు నగర్ చల్లా జగన్నాథశాస్త్రి కళావేదికలో ఆదివారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని ప్రాచీన సాహిత్యంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ముందుగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ సామాజిక ప్రయోజనాల కోసం జాషువా తన కలాన్ని వినియోగించారన్నారు. లక్ష్మీ రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సాంబమూర్తినగర్: విజయవాడ వరదల్లో నష్టపోయిన మసీదులు, మదరసాకు రూ.1.02 లక్షలు సాయం అందజేసినట్లు కాకినాడ జామియా మసీదు(పెద్ద మసీదు) అధ్యక్షుడు ఎస్.ఎజాజుద్దీన్ తెలిపారు. కాకినాడలోని జామియా మసీదు, మదీనా, హబీబియా, మక్కా మసీదు, మజ్జిద్ ఏ ఆజాం ముసల్లీలు, హబీబియా మసీదు ప్రముఖులు, నూర్ ఎంటర్‌ప్రైజస్ అధినేత బషీర్‌ల సహకారంతో 1,02,100 సేకరించామన్నారు. ఈ మొత్తాన్ని విజయవాడ ఖండ్రిక, రామకృష్ణాపురం, పెద్దపులిపాక మసీదులకు, ఆర్ఆర్ పేట మదరసాకు చెక్‌ల రూపంలో అందజేసినట్లు ఎజాజుద్దీన్ పేర్కొన్నారు. ఎస్.జిలాని, ఎండీ ఖుతుబుద్దీన్, అబ్దుల్ బషీరుద్దీన్, ఎండీ సిద్దిక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్ అన్నారు. ఆదివారం కాకినాడ డీఎస్ఏ మైదానంలో వెయిట్‌లిఫ్టింగ్ హాల్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-17, 19 బాలబాలికలకు వెయిట్, పవర్ లిఫ్టింగ్ జిల్లా జట్లు ఎంపికలు, పోటీలు నిర్వహించారు. పవన్ యూత్ వెయిట్‌లిఫ్టింగ్ క్లబ్ కార్యదర్శి పీబీవీ శివకిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలు కమ్ పోటీలకు డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈ పోటీలకు 165 మంది క్రీడాకారులు హాజరయ్యారని డీఎస్ఏ వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ సతీష్‌కుమార్ తెలిపారు.

మాట్లాడుతున్న డీఎస్ఏ వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ సతీష్‌కుమార్

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

మసీదుసెంటర్ (కాకినాడ): వైద్యులంతా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ సమాజానికి మెరుగైన వైద్య సేవలందించాలని కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారిణి ఎస్.భరణి అన్నారు. ఆదివారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో కళాశాల 66వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఎఫ్‌వోతో పాటు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ, డీఎంఈ, కళాశాల ప్రిన్సిపల్ డా.డీఎస్‌వీఎల్ నరసింహం, వైస్‌ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్, ఆర్ఎంసీ స్పోర్ట్స్ బోర్డు ఉపాధ్యక్షుడు డా.పి.ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

వాలీవాల్ పురుషుల జట్టు విజేతలతో అతిథులు

చెస్ పోటీల్లో బంగారు పతకం

మసీదుసెంటర్: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన కేంద్రీయ విద్యాలయాల 53వ జాతీయస్థాయి చెస్ పోటీల్లో కాకినాడ జిల్లాకు చెందిన యశస్వి గంగాధర్ బంగారు పతకం సాధించాడు. ఇటీవల అయిదు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఏపీ తెలంగాణా రీజన్‌కు చెందిన గంగాధర్ 9 రౌండ్లలో 7.5 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. గంగాధర్ కాకినాడ కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. బంగారు పతకం సాధించిన గంగాధర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ బి.శేఖర్, ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

కాకినాడపై పిఠాపురం జట్టు విజయం

గొల్లప్రోలు: యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా యునైటెడ్ టీచర్స్ క్రికెట్ లీగ్ జిల్లాస్థాయి పోటీల్లో పిఠాపురం నియోజకవర్గ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. కాకినాడ జిల్లా స్థాయిలో పిఠాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాలకు సంబంధించిన జట్లకు క్రికెట్ పోటీలు చేబ్రోలులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆదివారం జరిగాయి. పిఠాపురం, కాకినాడ సిటీ నియోజకవర్గాల జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. పిఠాపురం జట్టు 8 ఓవర్లకు 93 పరుగులు చేసి ఆలౌట్‌గా నిలవగా, కాకినాడ సిటీజట్టు 31 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. 62 పరుగులు తేడాతో పిఠాపురం నియోజకవర్గం జట్టు జిల్లా స్థాయి పోటీల్లో విజేతగా నిలిచింది.

తెలుగు సాహిత్యానికి జవసత్వం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెలుగు సాహిత్యానికి జవసత్వాలిచ్చిన మహోన్నత వ్యక్తి బొజ్జా విజయభారతి అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం హైదరాబాద్‌లో మృతిచెందిన విజయభారతి సంతాప సభను సామాజిక న్యాయ సాధన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పింఛనర్ల సంఘ భవనంలో జరిగిన ఈ సభకు ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. పాత్రికేయుడు మలసాని శ్రీనివాస్, బుద్ధవిహార్ అధ్యక్షుడు పీవీ సత్యనారాయణమూర్తి, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డా.పవన్‌కుమార్, డా.కె.భానుమతి, కాశి రామారావు, ఎం.నూకరాజు, కె.సింహాచలం, అయినాపురపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయం

సాంబమూర్తినగర్: ప్రముఖ రచయిత్రి, సామాజిక ఉద్యమకారిణి బొజ్జా విజయభారతి జీవితం ఆదర్శప్రాయమని పౌర సంక్షేమ సంఘ కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. అర్భన్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని పింఛనర్ల సమావేశ హాలులో ఆదివారం సంతాప సభ నిర్వహించారు. అయితాబత్తుల రామేశ్వరరావు, మలసాని శ్రీనివాసరావు, డాక్టర్ భానుమతి పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థిని బ్యాగులో ఆభరణాలు చోరీ

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఓ పీజీ వైద్య విద్యార్థిని బ్యాగులోని బంగారు వస్తువులు, వాచీ చోరీపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. డా.ఎం.మంగ శిరీష కాకినాడ ఆర్ఎంసీలో ఆప్తమాలజీలో పీజీ ద్వితీయ ఏడాది చదువుతున్నారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు బ్యాగు బయట ఉంచి జీజీహెచ్‌లోని ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లారు. మధ్యాహ్నం 12.30 గంటలకు చూడగా బ్యాగులోని బంగారు గాజులు, వాచ్, బంగారు ఉంగరాలు కనిపించలేదు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు అల్పాహారం

కాకినాడ కలెక్టరేట్: శ్రీకృష్ణ పరివార్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దివ్యజ్ఞాన సమాజం వద్ద మాధవసేవ పేరుతో పేదలకు అల్పాహారం, పండ్లు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేశారు. పరివార్ సభ్యులు వారి ఇళ్ల వద్ద అల్పాహారాన్ని తయారు చేసి పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా పరివార్ ప్రతినిధి పెద్దిబొట్ల సుధా మాధురి మాట్లాడుతూ భగవద్గీత ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా సభ్యులు స్వయంగా తయారు చేసిన పదార్థాలను పేదలకు అందజేస్తున్నామన్నారు. పరివార్ సభ్యులు వై.లక్ష్మి, ఆర్.గోవిందకుమారి, బి.భవాని, సి.హెచ్.చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

రయ్.. రయ్..! పంచ్ విసిరేయ్..!



స్కేటింగ్ చేస్తున్న క్రీడాకారులు ● బాక్సింగ్‌లో తలపడుతూ..

కాకినాడ డీఎస్ఏలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, రోలర్ స్కేటింగ్ జిల్లా జట్ల ఎంపికలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తలపడుతున్న ఇద్దరు క్రీడాకారులు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది బాలబాలికలు హాజరయ్యారని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్.జార్జి తెలిపారు. అండర్-19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శివరామకృష్ణ, అసిస్టెంట్ సెక్రటరీలు సునీల్‌కుమార్, పరశురాం, పీడీలు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, మసీదుసెంటర్ (కాకినాడ)**

GENERAL NOTICE

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT KAKINADA

O.P.No.3 of 2024

(For the estate of the deceased Kruttiventi Perraju alias Junior alias Vijaya)

Between:

1.Kruttiventi Varalakshmi
2.Kruttiventi Perraju
3.Kruttiventi Venkata Krishnam Raju
4.Srimahalakshmi Kruttiventi
5.Kruttiventi Sree Venkata Raghava Sesha Lakshmi ... Petitioners

And

Nil ... Respondents

Please take notice that, the petitioners shown as above have initiated succession proceedings in above court touching their lone entitlement to the schedule of moveable security of interest in shares left behind by their above mentioned deceased family-head.

In the said claims over the schedule properties by petitioners, if anyone is having any interest/claims/objections, then such of the interested persons/claimants/objectors can figure by themselves by appearing before above court on 16.10.2024 and can submit their version in writing either personally or through their authorised agents/advocates.

SCHEDULE OF PROPERTIES

The property lying in form of share certificates lying with various companies are detailed in terms of share-holders-wise hereunder

SHARES IN THE NAME OF Smt. KRUTHIVENTI SRIMAHALAKSHMAMMA

S.No.	Company Name	No.of Shares	Folio Number	Value per share as on dt.	Total Amount
1	MRF	91	M00101	130269.35	1,18,54,511
2	PFIZER	222	P0016399	4195.15	931323
3	SAREGAMA	90	93297	444.25	39982

**SHARES IN THE NAME OF SRI

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

సామర్లకోట: పంచారామ క్షేత్రమైన సామర్ల కోట కుమారారామ భీమేశ్వరాలయంలో అక్టోబరు 3 నుంచి 12 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నీల కంఠం తెలిపారు. 10 రోజుల పాటు ఈ వేడుకల్లో బాలాత్రిపురసుందరి అమ్మవారికి రోజుకో అలంకరణ చేయనున్నామన్నారు.

భాజపా ఆధ్వర్యంలో గోపూజ

సర్పవరం జంక్షన్: సర్పవరం జంక్షన్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భాజపా కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గోవు ఘోష వినం గోవిందా-గోపూజ కార్యక్రమం నిర్వహించారు. లడ్డూ ప్రసాదంలో ఆవునెయ్యి కల్తీ చేయడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.

గుండె సంబంధిత వ్యాధులు దూరం

సామర్లకోట గ్రామీణం: జీవన శైలిలో కొన్ని మార్పులు చేసుకోవటంతో గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మెడికవర్ గుండె శస్త్రచికిత్స వైద్యులు డాక్టర్ నాయక్ పేర్కొన్నారు. ఏడీబీ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు.

భావనారాయణస్వామి సేవలో అదనపు కమిషనర్

సర్పవరం (సర్పవరం జంక్షన్): సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామిని దేవాదాయశాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: వలసపాకల ఎస్సీ పేటలోని ప్రాథమిక పాఠశాల వద్ద వర్షం వచ్చినప్పుడల్లా సీసీ రోడ్డు మీద రోజుల తరబడి నీరు నిలిచిపోతుంది. దీంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం.. – **పి.రాంబాబు, గ్రామస్థుడు**

సమాధానం: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి కచ్చా డ్రెయిన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. – **కె.అప్పారావు, ఎంపీడీవో**

సమస్య: కరప కొత్తపేట వీధిలో తాగునీటి పైపులైన్ నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కలుషితమై వస్తోంది. నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి. – **కె.సత్యనారాయణ, స్థానికుడు**

సమాధానం: క్షేత్రస్థాయి సిబ్బందితో తాగునీటి పైపులైన్‌ను పరిశీలించి ప్రజలకు సక్రమమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం. – **వి.సునీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: స్థానిక నాగేశ్వరరావువీధిలో కొన్ని విద్యుత్తు స్తంభాల వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు చీకటిగా ఉంటుంది. చర్యలు తీసుకోవాలి. – **సత్యనారాయణ, పెద్దాపురం**

సమాధానం: వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – **కేవీ పద్మావతి, కమిషనర్, పెద్దాపురం**

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ గ్రామీణం: **80085 74325**
పెద్దాపురం: **80085 74198**
పిఠాపురం: **80085 65544**

– న్యూస్‌టుడే, కరప, పెద్దాపురం

మూతపడి ఏడాది.. వినియోగానికి దారేదీ?

ఎక్స్‌రే యూనిట్ పనిచేయక రోగులకు అవస్థ

పిఠాపురం, న్యూస్‌టుడే: 'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' అన్న చందంగా మారింది పిఠాపురం ప్రభుత్వాసుపత్రి పరిస్థితి. ఇక్కడికి వందల సంఖ్యలో రోగులు వస్తుండగా, వారికి మెరుగైన వైద్యం అందించలేని దుస్థితి. ఏడాది కాలంగా ఎక్స్‌రే యూనిట్ మూతపడినా సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీంతో వైద్యులే ఎక్స్‌రే కోసం ప్రైవేటు ల్యాబ్‌లకు సిఫార్సు చేస్తుండటం గమనార్హం. చివరకు సీఆర్ పరికరమూ మాయం కాగా, అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు.

ప్రమాదాలు జరిగినా..

ఈ ఆసుపత్రికి రోజుకు 500 మంది వరకు రోగులు వస్తుంటారు. ఇందులో కచ్చితంగా 100 మంది మేర గర్భిణులు ఉంటారు. మరోవైపు చిత్రాడ నుంచి కత్తిపూడి వరకూ, కత్తిపూడి నుంచి తాటిపర్తి జంక్షన్ వరకూ జాతీయ రహదారి ఉంది. ఈ మార్గంలో నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. ఆ కేసులన్నీ ఈ ఆసుపత్రికి వస్తుంటాయి. రోజూ రోగులతో ఆసుపత్రి కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటి ఇక్కడ వైద్యులు, వైద్య సిబ్బంది బాగానే ఉన్నా రోగులకు మాత్రం సరైన వైద్యం అందడం లేదు. రోగుల కోసం వేచి ఉండే గది నిర్మాణం తలపెట్టి ఏడేళ్లవుతున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు.

ఎక్స్‌రేకు కష్టకాలం

ఈ ఆసుపత్రికి గతంలో ఒక స్వచ్ఛంద సంస్థ ఎక్స్‌రే యూనిట్ అందించింది. అది కాలం చెల్లడంతో మరో ప్రైవేటు సంస్థ సీఎస్ఆర్ కింద రూ.10లక్షల విలువైన ఎక్స్‌రే యూనిట్ పరికరాలు ఏడాది క్రితం అందజేశారు. నాలుగు నెలల క్రితం ప్రభుత్వం కూడా రూ.5లక్షలు విలువైన ఎక్స్‌రే యూనిట్ విభాగాలే అందించారు. ఎక్స్‌రే పరీక్షలు చేసే సిబ్బందీ ఇక్కడ అందుబాటులో ఉన్నారు. కానీ ఏడాదిగా రోగులకు ఈ సేవలు అందడం లేదు. రోజుకు 50 మందికి మేర ఎక్స్‌రే అవసరం ఉంటుంది. వారంతా ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తుండటం పరిపాటైంది. ఈ యూనిట్‌లో కీలకమైన సీఆర్‌తో పాటు రూ.6లక్షల విలువైన ఇతర పరికరాలు చోరీ జరిగినట్లు చెబుతున్నారు. ఇలా కీలక విభాగాలు పడకేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాతతో మాట్లాడగా.. ఎక్స్‌రే యూనిట్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో తెరుచుకోని ఎక్స్‌రే రూమ్

నేడు

పిఠాపురంలో పీజీఆర్ఎస్

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రథాల పేట సెంటర్‌లోని అంబేడ్కర్ ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి అధికారులు హాజరవుతారని స్పష్టం చేశారు.

కౌన్సిల్ సమావేశం: పిఠాపురం: పిఠాపురం పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ, ప్రత్యేక సమావేశాలు సోమవారం ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభమవుతాయన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం: పెద్దాపురం: మర్లావ ఫీడర్‌పై విద్యుత్తు మరమ్మతుల కారణంగా సోమ, మంగళవారాల్లో విద్యుత్తు సరఫరాకు ఉండదని ఆ శాఖ ఈఈ ఏపీఎన్‌డీఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు.

గొల్లప్రోలు జగనన్న కాలనీకి నిలిచిన రాకపోకలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారున ఏలేరు, సుద్దగడ్డ (కొండకాలువ) ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. గొల్లప్రోలు జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో సుద్దగడ్డ వరదనీరు 6 అడుగుల ఎత్తున ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాల మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. గొల్లప్రోలు నుంచి సూరంపేట వెళ్లే మార్గంలోనూ నీటి ప్రవాహంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గొల్లప్రోలు నుంచి తాటిపర్తి వెళ్లే పుంత రోడ్డులో కాజ్‌వేపై ఇదే పరిస్థితి.

పంట పొలాల మీదుగా వెళుతున్న కాలనీ వాసులు

ఉదయ్ శ్రీనివాస్‌కు సత్కారం

ఎంపీను సన్మానిస్తున్న జ్యోతుల శ్రీనివాస్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: రవాణా, సాంస్కృతిక, పర్యాటకశాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా ఎన్నికైన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌ను జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ సత్కరించారు. పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడంతో కాకినాడ జిల్లాలో పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జ్యోతుల సీతారాంబాబు, కోలా నాని, సకినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా దివ్యాంగుల దీక్ష

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా గొల్లప్రోలులోని బస్టాండు ఎదుట ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం దివ్యాంగులు దీక్షను చేపట్టారు. పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. మర్రెడ్డి శ్రీనివాస్ సంఘీభావం తెలిపి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

గ్రామీణులకు నేత్ర వైద్య సేవలు

తాళ్లరేవు: పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచి దున్నా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్య శిబిరం జరిగింది. నేత్ర ఆసుపత్రి వైద్యులు సీహెచ్ కుమార్, పి.సాయిలక్ష్మి పర్యవేక్షణలో 103 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేశారు.

వరద బాధితులకు రూ.50 వేల సాయం

తాళ్లరేవు: తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు రూ.50 వేల సాయం అందించినట్లు రీజియన్-3 ఛైర్మన్ బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. చెక్కును జిల్లా గవర్నర్ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్‌కు సామర్లకోటలో అందించామన్నారు.

పరిశుభ్రతకు పాడి రైతులు కృషి చేయాలి

సామర్లకోట, గ్రామీణం, న్యూస్‌టుడే: పశువుల వ్యర్థాలు, గడ్డి వంటి వాటిని రోడ్డుపై వేయకుండా పాడి రైతులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. మండలంలోని ఉండూరులో పశుసంవర్ధకశాఖ, రాష్ట్రీయ గోకుల్‌మిషన్ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు, చికిత్స శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచి సత్యాడి ధనలక్ష్మి, డీడీ డాక్టర్ డీబీఆర్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, సామర్లకోట పట్టణంలో పలు దుర్గమ్మ ఆలయాలలో అమ్మవార్లను ఎమ్మెల్యే, తుమ్మల రామస్వామి దర్శించుకున్నారు. స్థానిక రాజీవ్ గృహకల్ప సముదాయంలో దుర్గమ్మ ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సదాశివనగర్, ఎంప్లాయిస్ కాలనీలో వనమహోత్సవ కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

దాడి పద్మనాభం దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరులు

ఉపాధ్యాయులతోనే ఆదర్శ సమాజం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఆదర్శవంతమైన సమాజం, బాధ్యతాయుతమైన పౌరులు తయారయ్యేందుకు ఉపాధ్యాయుల కృషే కారణమని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. గొల్లప్రోలులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు దాడి పద్మనాభం పదవీ విరమణ సందర్భంగా స్థానిక ఫంక్షన్‌హాలులో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. పద్మనాభం, ఉమారాజమంగతాయారు దంపతులను మాజీ ఎమ్మెల్యే వర్మ, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ గండ్రేటి మంగతాయారు తదితరులు సన్మానించారు.

పిఠాపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. ఆదివారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

వర్షపు నీటికి దారేది..?

సుంకరపాలెం ప్రధాన రహదారిపై ఇలా..

తాళ్లరేవు, న్యూస్‌టుడే: సుంకర పాలెం నుంచి యానాం వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో యానాం, సుంకర పాలెం వెళ్లే వాహన చోదకులు వారం రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం నీరు వెళ్లేలా మార్గం చూపడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి జ్యోతిసుధాను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: సముద్ర తీరాలను పరిరక్షించుకోవడం ద్వారా పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించవచ్చని రిలయన్స్ ఇండస్ట్రీస్ కేజీ డీ6 గాడిమొగ ఆపరేషన్స్ హెడ్ ప్రవీణ్ నందగిరి తెలిపారు. కాకినాడ గ్రామీణం సూర్యారావుపేట సముద్ర తీరంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంస్థ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు చెత్త సేకరించి పంచాయతీ సిబ్బందికి అప్పగించారు. రిలయన్స్ అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించి కిట్స్ అందించారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

అక్రమ కొళాయి.. నిర్లక్ష్యమిదోయి..

పెద్దాపురం, సామర్లకోట, న్యూస్‌టుడే: పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘాల్లో సుమారు 1,500 వరకు అక్రమ కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, అధికారుల పరిశీలన కరవుతో ఇవి వెలుగు చూడడంలేదని స్థానికులు వాపోతున్నారు. పెద్దాపురంలో 500, సామర్లకోట పట్టణంలో వెయ్యి వరకు ఈ కనెక్షన్లు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. పెద్దాపురంలో ఈ కనెక్షన్ల వల్ల సుమారు రూ.4.50 లక్షల వరకు పురపాలక సంఘం నష్టపోతోంది. సామర్లకోట పట్టణంలో ఈ నష్టం సుమారు రూ.9 లక్షలు. ఈ విషయమై పెద్దాపురం, సామర్లకోట కమిషనర్లు కేవీ పద్మావతి, శ్రీవిద్యతో మాట్లాడగా.. సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే కొందరు అక్రమ కొళాయి కనెక్షన్‌దారులు డబ్బులు చెల్లించి రెగ్యులర్ చేయించుకుంటున్నారు. మిగిలిన వారిని పరిశీలిస్తున్నట్లు వివరించారు.

పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న పండితులు

మరిడమ్మకు విశేషాభిషేకాలు

పెద్దాపురం: పెద్దాపురం మరిడమ్మ ఆలయంలో ఆదివారం పంచామృతాభిషేకం, పెండి, బంగారు పుష్పాలతో అర్చనలు నిర్వహించారు.

శత జయంతి ఉత్సవాలు

పెదపూడి: పెదపూడి మండలం సంపర రామాలయం వద్ద భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 98వ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేడుకలు ఆదివారం నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపి శివలింగాన్ని అలంకరించారు.

భవానీ మాల స్వీకరణ

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రంలో భవానీ మాలధారణకు భక్తులు పోటెత్తుతున్నారు. దసరా దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏటా స్థానిక భక్తులు ఇక్కడ అర్చకుల వద్ద మాలాధారణ చేస్తుంటారు. భక్తుల కోసం అన్నదాన సదుపాయం కల్పిస్తున్నారు.

పొష్టికాహారంతో ఆరోగ్యం

సుభాష్‌ను సత్కరిస్తున్న నాయకులు

కాజులూరు: పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం గొల్లపాలెంలో పీఎస్ఎన్‌మూర్తి కళాశాలలో గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు ఎంవీపీ జగన్‌మోహన్, ఎస్.రత్నమౌనిక తదితరులు రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.

తాళ్లరేవు: సుంకరపాలెంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆదివారం మధ్యాహ్నం కూటమి శ్రేణులు బేకుమూడి లక్ష్మణరావు, గంజా సూరిబాబు, మోపూరి వెంకటేశ్వరరావు, వేగేశ్న భాస్కరరాజు కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని వారు ఘనంగా సత్కరించారు.

పెద్దాపురం ఆర్డీవోగా శ్రీరమణి బాధ్యతలు

పెద్దాపురం: పెద్దాపురం ఆర్డీవోగా కె.శ్రీరమణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కాకినాడలో డీఆర్‌డీఏ పీడీగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇంత వరకు ఆర్డీవోగా పనిచేసిన జె.సీతారామారావును మంగళగిరిలో రిపోర్టు చేయమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చదరంగంలో గంగాధర్‌కు స్వర్ణం

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం పి.వెంకటాపురంలోని కేంద్రీయ విద్యాలయలో పదో తరగతి చదువుతున్న క్రీడాకారుడు సూరాడ యశస్వి సత్యగంగాధర్ చదరంగం పోటీల్లో బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ బి.శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన పోటీల్లో ఈ విజయం సాధించినట్లు ఆయన వివరించారు.

సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

సామర్లకోట: లయన్స్‌క్లబ్‌లో చేరిన సభ్యులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలు అందించాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈవీవీ ఈశ్వర కుమార్ అన్నారు. గాంధీ బొమ్మసెంటర్ యార్లగడ్డ రైతు భవన్‌లో క్లబ్‌లో చేరిన సభ్యులు, నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సామర్లకోట శ్రీబీమేశ్వర లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్ ఆర్‌వైఎస్‌కే పెదబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ముక్తికా సరస్సులో చేపలు స్వాహా

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం సర్పవరం గ్రామంలోని పురాణ ప్రసిద్ధ భావనారాయణస్వామి ఆలయం పలు వివాదాలకు నిలయంగా మారుతోంది. అధికారుల నిర్ణయాలు, ఉదాసీన వైఖరి కారణంగా పలు అక్రమాలకు తావిస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు అనుమతులు లేకుండా గోవుల పందేరానికి దిగడం ఓ ఎత్తయితే.. ఇక్కడి ముక్తికా సరస్సులో నిబంధనలకు విరుద్ధంగా నిషేధ ఆజ్ఞలు ఉల్లంఘించి ఆదివారం ఓ పార్టీకి చెందిన కొందరు నాయకుల ఆధ్వర్యంలో సరస్సులో నీళ్లు తోడించి మరీ చేపలవేట సాగించడం గమనార్హం. చివరకు అలా చేపలు అమ్మగా వచ్చిన సొమ్మునూ స్వామి వారి ఖాతాలో వేయకుండా.. కొందరు ప్రైవేటు వ్యక్తులు జేబులో వేసుకోవడం విమర్శనాత్మకమైంది. ఈ విషయమై ఆలయ ఈవో భీమశంకరరావుతో మాట్లాడగా.. సమాధానం చెప్పకుండా దాటవేశారు.

పోటీలకు ఎంపికైన పిఠాపురం నియోజకవర్గ ఉపాధ్యాయ జట్టు

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పిఠాపురం జట్టు

గొల్లప్రోలు, శంఖవరం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా యునైటెడ్ టీచర్స్ క్రికెట్ లీగ్ జిల్లాస్థాయి పోటీల్లో పిఠాపురం నియోజకవర్గ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. కాకినాడ జిల్లా స్థాయిలో పిఠాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాలకు సంబంధించిన జట్లకు క్రికెట్ పోటీలు చేబ్రోలులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆదివారం జరిగాయి. క్రికెట్‌లీగ్‌ను యూటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కెవివి నగేష్, ప్రధాన కార్యదర్శి రవిచక్రవర్తి.. జిల్లాస్థాయి క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్‌ను ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పిఠాపురం నియోజకవర్గం జట్టు జిల్లాస్థాయి పోటీల్లో విజేతగా నిలిచి.. అక్టోబరు 4 నుంచి గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

యోగా పోటీల్లోనూ.. పిఠాపురం: జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులంతా రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఏపీ యోగా అసోసియేషన్ ఆఫ్ కాకినాడ వ్యవస్థాపక అధ్యక్షులు వనం వీరబాబు, సత్య ప్రియ అన్నారు. పిఠాపురం అంబేడ్కర్ ఫంక్షన్ హాలులో ఆదివారం జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. యోగహరి, రామస్వామి, జ్యోతి, వెంకట్, వరలక్ష్మి పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదు

పెద్దాపురం: రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ సభ్యురాలు తుమ్మల పద్మజాలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించారు. అల్లు ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారు బైపాస్‌రోడ్డులోని బి.ప్రత్తిపాడు కూడలి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పశ్చిమగోదావరిజిల్లా లింగాపాలెం మండలం ధర్మాజిగూడెం గ్రామానికి చెందిన అక్కిరాజు శ్రీనివాసరాజు (58) మృతి చెందినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కత్తిపూడి నుంచి పిఠాపురం వైపు ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో శ్రీనివాసరాజు మృతిచెందినట్లు ఎస్సై వివరించారు. శ్రీనివాసరాజు లారీ డ్రైవరుగా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తామన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమీపంలో జూదం ఆడుతున్న బృందంపై దాడిచేసి ఏడుగురిని అరెస్టుచేసినట్లు ఎస్సై ఎన్.రామకృష్ణ తెలిపారు. వారి నుంచి రూ. 25,870 నగదు తదితరాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తి

నివాళి అర్పిస్తున్న నాయకులు

తాళ్లరేవు: శెట్టిబలిజల జాతి పిత దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుతామని తాళ్లరేవు మండల శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ కమిటీ నాయకులు రెడ్డి శివాజీ, దొంగ శ్రీను, రాయుడు గోవిందు పేర్కొన్నారు. అల్లవరంలో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆదివారం తాళ్లరేవు మండలం నుంచి యువకులు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలి వెళ్లారు. తాళ్లరేవులోనూ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

జయకృష్ణను సన్మానిస్తున్న చేనేత ప్రతినిధులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వారి సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ సూరిశెట్టి జయకృష్ణ అన్నారు. చేబ్రోలులోని హరేరామనగర్‌లో ఆదివారం సాయంత్రం జయకృష్ణకు పద్మశాలీయుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చల్లా చినబాబు, ఉలవకాయల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

పిఠాపురం: చట్ట సభల్లో విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక అవకాశం కల్పించాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు కోరారు. పిఠాపురం చెలికాని భావనరావు సభాసదన్‌లో ఆదివారం విశ్వ బ్రాహ్మణుల సంఘ జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది విశ్వ బ్రాహ్మణులు ఉన్నామన్నారు. 28 సమస్యలపై నిత్యం పోరాడుతుంటే ఒక్కటి

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

లబ్‌డబ్ లయ తప్పకుండా నడక

మారథాన్‌లో రోటరీక్లబ్ ప్రతినిధులు

తుని, న్యూస్‌టుడే: గుండె ఆరోగ్యంగా, భద్రంగా ఉంచుకోవాలని చెబుతూ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మారథాన్ నిర్వహించారు. 'ప్రపంచ హృదయ దినోత్సవం' సందర్భంగా ఆదివారం పట్టణంలోని రెడ్‌కా న్వెంట్ వీధిలోని రోటరీ హాలు నుంచి సభ్యులు పుర వీధుల్లో నడిచారు. క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ మంగ రాజు, కార్యదర్శి ఎన్. వీర్రాజు, కోశాధికారి కె.కిషోర్ రెడ్డి, వైద్యులు ఎన్‌వి సుబ్బారావు, పి.ప్రసాద్, టి. నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాగితాలమ్మ జాతర

బెండపూడి జాతరలో గ్రామస్థులు

తొండంగి, న్యూస్‌టుడే: బెండపూడి గ్రామ దేవత కాగితాలమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంలో మహిళలు పసుపు చీరలు కట్టి నీళ్ల బిందెలతో గ్రామమంతా డప్పులు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. గరగ నృత్యాలు ఆకట్టుకున్నాయి. గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం

చెత్త తొలగింపు

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని గంగవరం గ్రామ ప్రధాన రహదారిలో చెత్తతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి నానాజీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. సిబ్బందిని పంపించి పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయించారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

నేడు సిరిపురంలో నేత్ర వైద్య శిబిరం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురం గ్రామంలో నేడు నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెదేపా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బచ్చల శివ తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. రాజమహేంద్రవరం గౌతమి నేత్ర వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు.

పీఠాధిపతికి ఆహ్వానం

పీఠాధిపతికి చిత్రపటాన్ని అందిస్తున్న పండితులు

తుని గ్రామీణం: కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామిజీకి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం సిబ్బంది ఆహ్వానపత్రికను అందించారు. ఆదివారం ఆశ్రమానికి వచ్చి దసరా ఉత్సవాలకు నిర్వహించే పూజలకు హాజరు కావల్సిందిగా అమ్మవారి చిత్రపటాన్ని అందించి కోరారు.

అన్నవరం ఉద్యోగులకు అంతర్గత బదిలీలు

అన్నవరం: దేవస్థానంలో పలువురు ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేస్తూ ఈవో కె.రామచంద్రమోహన్ ఆదేశాలిచ్చారు. ఏఈవోలు, సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు ఇందులో ఉన్నారు. పెద్దాపురం మరిడమ్మ ఆలయం నుంచి బదిలీపై వచ్చిన సహాయకమిషనర్, ఏఈవో రామ్మోహనరావుకు ప్రతాలు, పరోక్ష సేవ, ఎస్టాబ్లిష్‌మెంటు, ట్రస్ట్‌బోర్డు తదితర విభాగాలు కేటాయించారు. ఏఈవోలు బ్రమరాంబకు అన్నదానం, అకౌంట్స్, జగ్గారావుకు సెంట్రల్ స్టోర్స్, సన్నిధి, కొండలరావుకు ఆలయం, సీ సెక్షన్ ఎల్. శ్రీనివాసరావుకు సీఆర్వో, ప్రసాదం, పారిశుద్ధ్యం విభాగాలు కేటాయించారు. విజయవాడ నుంచి బదిలీపై వచ్చిన వెంకటరెడ్డికి పీఆర్వో, రిసెప్షన్ బాధ్యతలు ఇచ్చారు. సూపరింటెండెంట్లు భాస్కర్‌ను ప్రసాదం, సుబ్రహ్మణ్యం సీఆర్వో, రవాణా, అనకాపల్లి ప్రసాద్ ఎస్టాబ్లిష్‌మెంట్, ప్రతాలు, బి.సత్యశ్రీనివాస్ రిసెప్షన్, సెంట్రల్ స్టోర్స్‌లకు బదిలీ చేశారు.

జగ్గంపేట సీఐ బాధ్యతల స్వీకారం

గండేపల్లి(జగ్గంపేట)న్యూస్‌టుడే: జగ్గంపేట నూతన సీఐగా ఆదివారం **వైఆర్‌కె శ్రీనివాస్** బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గండేపల్లి ఎస్సై శివనాగబాబు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, కిర్లంపూడి ఎస్సైలు, సర్కిల్ సిబ్బంది సీఐను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చిరు వ్యాపారులకు అండగా ప్రభుత్వం

• వ్యాపారాభివృద్ధికి రుణాలు

న్యూస్‌టుడే – తుని, తుని పట్టణం

చిరు వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వీధి వ్యాపారులకు పలు పథకాలు అమలు చేస్తుండగా తుని పురపాలక సంఘంలో పీఎం స్వానిధి పథకంలో అనేక మంది నమోదు చేయించుకుని లబ్ధి పొందారు. క్షేత్రస్థాయిలో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించి వీధి వ్యాపారులు ఎక్కడెక్కడ, ఎందరున్నారో గుర్తిస్తున్నారు. చిరువ్యాపారులు సంఘాలుగా ఏర్పడితే అనేక ప్రయోజనాలు కల్పించి, గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. పట్టణ పరిధిలో 25 సంఘాలు ఉండగా పురపాలక కమిషనర్, సీఐ ఆధ్వర్యంలో పనిచేసే 'టౌన్ వెండింగ్ కమిటీ'గా ఏర్పాటు చేస్తున్నారు.

పీఎం స్వానిధితో లబ్ధి

పట్టణంలో చిరువ్యాపారాలు చేసుకునే వారు పురపాలక సంఘంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) విభాగంలో ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాతో సంప్రదిస్తే ఆన్‌లైన్లో ప్రధాన మంత్రి స్వానిధి పథకంలో నమోదు చేస్తారు. దీనిలో నమోదు అయిన వారికి బీమా, రేషన్ కార్డుల జారీ, గర్భిణులకు ప్రసవం అనంతరం ఆర్థిక సహాయం ఇలా 8 రకాల ప్రయోజనాలు ఉంటాయి. ప్రస్తుతం తుని పట్టణ పరిధిలో నమోదు చేసుకున్న వ్యాపారులు అనేక మంది ఆరు సంఘాలుగా ఏర్పడ్డారు. ఇంకా పందల మంది చిరు వ్యాపారులు అవగాహన లేక రిజిస్ట్రేషన్లు చేసుకోక పోవడంతో లబ్ధి పొందలేకపోయారు.

ఆన్‌లైన్లో నమోదు

- పట్టణ పరిధిలో ఇప్పటికే 1,116 మంది చిరువ్యాపారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.
- వీరు తొలివిడతగా రూ.10 వేలు బ్యాంకుల నుంచి రుణం అందుకున్నారు.
- సకాలంలో 458 ఈ సొమ్ము చెల్లించడంతో వీరు మళ్లీ రూ.20 వేలు చొప్పున రుణం పొందారు.
- వ్యాపారాలు వృద్ధి చేసుకుని మూడోసారి రూ.30,000 - 50,000 వరకూ 52 మంది మళ్లీ రుణాలు పొందారు. ● గత కొన్నేళ్లలో సుమారు రూ.2.10 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది, తాము ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషిచేస్తున్నారు.

తుని మెయిన్‌రోడ్డులో వీధి వ్యాపారులు

సకాలంలో చెల్లిస్తే మేలు..

వీధి వ్యాపారులుగా నమోదు చేసుకున్నాక తొలివిడతలో మంజూరు అయ్యే రూ.10 వేలు బ్యాంకు రుణం, 10 నెలల్లో తిరిగి సక్రమంగా చెల్లిస్తే మళ్లీ ఎక్కువ రుణం పొందేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో చెల్లించే వడ్డీలోనూ ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. చిరువ్యాపారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- శ్రీదేవి, మెప్మా సీఎంఎం, తుని

జై సత్యదేవ..

సత్యదేవుని రథ సేవలో భక్తులు

అన్నవరం: సత్యదేవుని రథసేవ ఆదివారం జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై ఆశీనులను చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. జై సత్యదేవ అంటూ భక్తులు స్వామి నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది.

ప్రత్తిపాడు: మినర్వా విద్యాసంస్థల ఎదురుగా ఉన్న ప్రదేశంలో నవంబరు 4న అయ్యప్ప స్వామికి కోటి బిల్వార్చన, లక్ష దీపోత్సవం జరగనున్నాయి. సన్నిధానం పూజారి మేల్ శాంతి హాజరవుతారని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

అమ్మ సన్నిధి... భక్తుల పెన్నిధి

తుని గ్రామీణం: లోవకొత్తూరు తలుపులమ్మ దేవస్థానం ఆదివారం భక్తుల తాకిడితో నిండిపోయింది. సుమారు 7 వేలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి సుమారు రూ.3.50 లక్షలు ఆదాయం సమకూరినట్లు డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు.

విజయవాడకు పాదయాత్రగా భవానీలు

శంఖవరం: కత్తిపూడి నుంచి విజయవాడ అమ్మవారి దర్శనానికి భవానీ భక్తులు ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. కంచిబోయిన శ్రీను గురు భవానీ ఆధ్వర్యంలో 15 మంది భవానీలు ప్రత్యేక పూజలు అనంతరం కదిలారు. వజ్రకూటం నుంచి మరో 10 మంది వాళ్లతో పాటు వెళ్లారు.

రూ.50 లక్షలతో డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

బాలుర వసతి గృహానికి ఇన్వర్టర్ అందజేత

గండేపల్లి(జగ్గంపేట): హాస్టళ్లలోని విద్యార్థుల సౌకర్యార్థం దాతల సాయం అవసరమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఆదివారం జగ్గంపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహానికి కొత్త కొండబాబు రూ.21 వేలు విలువైన ఇన్వర్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా హాస్టల్ వార్డెన్‌కు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగ్గంపేటలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం శిథిలమవ్వడంతో, కోనేటి వీధిలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవనంలో తాత్కాలిక వసతి కల్పించామన్నారు. ఈ భవనంలో విద్యుత్తు సరఫరా లేనప్పుడు విద్యార్థుల కష్టాన్ని చూసిన కొత్త కొండ బాబు ఇన్వర్టర్‌ను ఇవ్వడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.

ఇన్వర్టర్ పత్రం వార్డెన్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, కొండబాబు

గండేపల్లి (జగ్గంపేట) న్యూస్‌టుడే: మోడల్ డిగ్రీ కళాశాలలో ల్యాబ్, పరికరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన నిధులను వెచ్చించనున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆదివారం జగ్గంపేట తెదేపా పార్టీ కార్యాలయంలో తెదేపా, భాజపా నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2019 నుంచి 2024వరకు వైకాపా ప్రభుత్వంలో డిగ్రీ కళాశాల ఏ అభివృద్ధి పనులకు నోచుకోలేదని ప్రస్తుతం ఎస్‌పీఎంసీఎల్ నిధులు మంజూరుకు సహకరించిన బిజేపి నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. పేరుకి జాతీయ రహదారిని అనుకున్న ఉన్నా వెనుకబడిన నియోజకవర్గమని, భాజపా అన్ని రకాలుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ మాట్లాడుతూ నెలరోజుల కిందట ఎమ్మెల్యేను కలవగా డిగ్రీ కళాశాల ల్యాబ్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారన్నారు. నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జయశ్రీ, కృష్ణవర్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ఎమ్మెల్యే నెహ్రూను కలిశారు. జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, పెద్దాపురం ఎక్సైజ్ సీఐ కొత్తపల్లి అర్జున్‌రావు, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ గంటా స్వరూప దేవి ఉన్నారు.

ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం: ఉత్తమ సమాజాన్ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులకే ఉందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. గురుపూజోత్సవ వేడుకలను ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణం, మండలం నుంచి పలువురు ఉత్తమ ఉపాధాయులుగా ఎంపిక కావడం సంతోషమన్నారు. ఉపాధ్యాయులను ఎమ్మెల్యే, ఎంపీపీ గొల్ల పల్లి బుజ్జిలు సన్మానించారు. వైస్ ఎంపీపీ రాజ్యలక్ష్మిదేవి, కౌన్సిలర్ బదిరెడ్డి గోపాలకృష్ణ, ఎంఈవో అబ్బాయి పాల్గొన్నారు.

ఉదయకుమారి సేవలు ప్రశంసనీయం

హెచ్‌ఎంకు ఉదయకుమారిని సన్మానిస్తున్న సిబ్బంది

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయురాలిగా ఉదయకుమారి విద్యార్థులకు అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి విజయశాంతి కొనియాడారు. వి. కొత్తూరు గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం పూసర్ల ఉదయకుమారి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల్లో విద్యాచైతన్యం తీసుకురావడంలో ఈమె చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల సిబ్బంది, గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఉదయకుమారిని ఘనంగా సన్మానించారు.

ఆత్మీయ కలయిక.. అపూర్వ వేదిక

ఏలేశ్వరంలో కలిసిన 1981-82 బ్యాచ్ విద్యార్థులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో 1981-82లో పదో తరగతి చదివిన వారంతా ఆదివారం పట్టణంలోని ఒక సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చాలా సంవత్సరాల తర్వాత కలిసిన వారంతా రోజంతా సంతోషంగా గడిపి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల తరవున సేవా కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. గురువులు ఉద్దగిరి సోమరాజు, సత్యనారాయణలను సన్మానించారు. ఈ వేదిక ఏర్పాటుకు ఎం.విజయ్‌రమేష్, కోరాడ ప్రసాద్, సురేష్, నాగేశ్వరరావు, ప్రకాశం, గంగ ఆచార్యులు సహకరించారు.

కల్తీ నెయ్యి బాధ్యులను శిక్షించాలంటూ ఒంటికాలిపై దీక్ష

తామరాడ ఆలయం వద్ద నిరసన

కిర్లంపూడి, న్యూస్‌టుడే: తితిదే శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన వారిని శిక్షించాలంటూ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మద్దతుగా మండలంలోని తామరాడలో జనసేన ఇన్‌ఛార్జి తుమ్మల పల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసైనికులు ఒంటికాలిపై నిలబడి నిరసన దీక్షను సాయంత్రం వరకు కొనసాగించారు. రమేష్ మాట్లాడుతూ..బాధ్యులను తక్షణం అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. కాయల మణికంఠ, సుంకర రాజు, ఎలుగుబంటి శ్రీను, రాంబాబు, తాతీలు, వినయ్ తదితరులు, భవానీ భక్తులు ఉన్నారు.

బడి దారి బాగుచేత

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో దుర్గ గుడి సమీపం నుంచి హైస్కూల్‌కు వెళ్లే దారి డంపింగ్ యార్డుగా మారిపోయింది. సమీప కాలనీ వాసులు చెత్తను ఇక్కడ పోగేస్తుండడంతో నిత్యం 600 మంది విద్యార్థులు వెళ్లడానికి ఇబ్బంది అవుతోంది. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఈ దారి అధ్వానంగా ఉన్న తీరు చర్చకు వచ్చింది. పంచాయతీ వర్గాలు స్పందించి చెత్తను తొలగించారు. సర్పంచి సుశీల, గ్రామ నాయకుడు అబ్బాయి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు ఊటా వీరబాబు ఈ పనుల్లో పాల్గొన్నారు.

గ్రామ సింహాలతో బెంబేలు

కిర్లంపూడి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుంపులుగా..

కిర్లంపూడి: గ్రామాల్లో శునకాల సంతతి పెరగడంతో గుంపులుగా సంచరిస్తున్నాయి. వాటి పక్క నుంచి వెళ్లేందుకు జనం జంకుతున్నారు. చిన్న పిల్లలు కుక్కల గుంపులను చూసి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి, రాజుపాలెం, వీరవరం, గెద్దనాపల్లి, ముక్కొల్లు, గోనేడ తదితర గ్రామాల్లో గ్రామ సింహాలు మందలు మందలుగా సంచరిస్తున్నాయి. దీనిపై పంచాయతీ అధికారి రమేష్‌బాబును వివరణ కోరగా స్థానికంగా కుక్కల సంచారంపై ఫిర్యాదులు వస్తున్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే : నీతారామపురానికి చెందిన పి.దుర్గాప్రసాద్(18) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు. ద్విచక్రవాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తూ కిందపడిన ఘటనలో గాయపడటంతో జీజీహెచ్‌లో చేర్చారు. తుని పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏడుగురిపై కేసు

రౌతులపూడి: మండలంలోని ఎం.చామవరం శివారున జూదం ఆడుతున్నారనే సమాచారంతో రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బంది ఆదివారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో జూదం ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసి, రూ.11300 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

వేదపాఠశాలలో పాము

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యగిరిపై ఉన్న వేదపాఠశాలలో ఆదివారం పాము భయాందోళన కలిగించింది. తరగతి గదుల వైపు వస్తుండటంతో సిబ్బంది అప్రమత్తమై వెంటనే హతమార్చారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తొండంగి: విద్యుత్తు లైను మరమ్మతుల నేపథ్యంలో సోమవారం ఉ॥ ఎనిమిది నుంచి మ॥ మూడు గంటల వరకు ఎ.కొత్తపల్లి, పీ.అగ్రహారం, శృంగవృక్షం, కృష్ణాపురం, రావికంపాడు, పీఈచిన్నాయిపాలెం, కొమ్మనాపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని ఈఈ రత్నాలరావు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ..

తొండంగి: బెండపూడి పంచాయతీ సుబ్బరాయపురం సమీపంలోని గోడేవారి తోటలో నివాసం ఉంటున్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. వివరాలివీ. జి. జగదీష్ ప్రసాద్, భార్య ధనలక్ష్మి ఈ నెల 26న తిరుపతి వెళ్లి ఆదివారం ఇంటికొచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి.ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా తెరచి ఉంది. దంపతులు అవాక్కయి నగదు పెట్టిన అరను చూడగా అందులో బంగారం, వెండి నగలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సీఐ చెన్న కేశవరావు, ఎస్సై జగన్మోహనరావు ఘటనా స్థలాన్ని, చోరీకి గురైన ఇంటిని పరిశీలించారు. 80 గ్రాములకు పైగా బంగారం, 90 గ్రాముల వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు. జగదీష్ విశాఖపట్టణంలోని ఓ కన్సల్టెన్సీలో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పిఠాపురం జట్టు

గొల్లప్రోలు: యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా క్రికెట్ లీగ్ జిల్లాస్థాయి పోటీల్లో పిఠాపురం నియోజకవర్గ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. జిల్లా స్థాయిలో పిఠాపురం, కాకినాడ సిటీ, రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తునిలకు సంబంధించిన జట్లకు పోటీలు చేబ్రోలులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆదివారం జరిగాయి.

కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలి

తుని: ప్రభుత్వం తక్షణం కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.రాము డిమాండ్ చేశారు. శాంతినగర్‌లో ఉన్న శాఖాగ్రంథాలయం వద్ద పలువురు అభ్యర్థులతో ఆదివారం మాట్లాడారు. రెండేళ్ల కిందట 6,100 పోస్టులకు సంబంధించిన ప్రకటనకు సంబంధించి ఇప్పటివరకూ ప్రక్రియ పూర్తి చేయలేదన్నారు. ప్రాథమిక రాతపరీక్ష 95,208 మంది అభ్యర్థులు రాసి దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షకు ఎదురుచూస్తున్నారన్నారు.

కొత్త భవనం.. పాత సమస్యలు

శాంతి ఆశ్రమం పీహెచ్‌సీ ఆవరణలో తుప్పలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని శాంతి ఆశ్రమంలోని పీహెచ్‌సీ చూడ చక్కని భవనం. ఆశ్రమ వర్గాలే స్థలాన్ని కేటాయించి చక్కని భవనాన్ని నిర్మించి స్వామి ఓంకార వైద్యాలయంగా నిర్వహించేవారు. డిస్పెన్సరీ నుంచి పీహెచ్‌సీ స్థాయికి పెరిగింది. ఎన్‌హెచ్‌ఎం నిధులు రూ.1.18కోట్లతో కొత్తభవనం నిర్మించారు. ఏడాది క్రితం ప్రారంభమైన ఈ పీహెచ్‌సీనీ ఇంకా పాత సమస్యలే వెంటాడుతున్నాయి. ప్రత్తిపాడు, శంఖవరం మండలాలకు ఈ పీహెచ్‌సీ వైద్యమే ఆధారం. ఇద్దరు వైద్యులు ఉండగా సరిపడనంత నర్సింగ్ సిబ్బంది లేరు. ఆరుపడకల స్థాయి ఉన్న పీహెచ్‌సీలో రోజూ 60 నుంచి 100 ఓపీ ఉంటుంది. మందుల కొరత లేకున్నా 24 గంటల వైద్య సేవలకు సరిపడ యంత్రాంగం లేదని రోగులు చెప్తున్నారు.

మరమ్మతులకు గురైన కూలర్

కూలరు మరమ్మతులకు గురైనా వినియోగంలోకి తేలేదని వాపోతున్నారు. ఆవరణలో తుప్పలు పెరిగిపోయాయి. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించడంతో పాటు భవనానికి తగ్గట్టుగా సేవలు విస్తరిస్తే బాగుంటుందని వారంతా కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పిఠాపురం జట్టు

గొల్లప్రోలు: యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా క్రికెట్ లీగ్ జిల్లాస్థాయి పోటీల్లో పిఠాపురం నియోజకవర్గ ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. జిల్లా స్థాయిలో పిఠాపురం, కాకినాడ సిటీ, రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తునిలకు సంబంధించిన జట్లకు పోటీలు చేబ్రోలులోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆదివారం జరిగాయి.

కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలి

తుని: ప్రభుత్వం తక్షణం కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.రాము డిమాండ్ చేశారు. శాంతినగర్‌లో ఉన్న శాఖాగ్రంథాలయం వద్ద పలువురు అభ్యర్థులతో ఆదివారం మాట్లాడారు. రెండేళ్ల కిందట 6,100 పోస్టులకు సంబంధించిన ప్రకటనకు సంబంధించి ఇప్పటివరకూ ప్రక్రియ పూర్తి చేయలేదన్నారు. ప్రాథమిక రాతపరీక్ష 95,208 మంది అభ్యర్థులు రాసి దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షకు ఎదురుచూస్తున్నారన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No: 39/2023 IN O.S.No: 161/2016

Between:

అల్లాడ సన్యాసిరావు ...D.H.R.(డిక్రీ హోల్డర్)

మరియు

పిళ్యాణం ఉమాదేవి ...J.D.R.(జడ్జిమెంట్ డెటర్)

J.D.R.:

పిళ్యాణం ఉమాదేవి, W/o రామచంద్రరావు, వయస్సు - 51 సం॥లు, డోర్.నెం: 5-14-66/4, సమితి ఆఫీసు వీధి, తుని, తుని మండలం, తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

పై E.P.లో డిక్రీ హోల్డర్ మీ మీద దాఖలు చేసుకున్న E.P.లో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గల E.P. ది.03-10-2024న వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10:30నిలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి పై E.P.లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియడల పై E.P.లో మీకు వ్యతిరేకముగ తీర్మానించబడునని తెలియజేయడమయినది.

(ఇది శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)

P.V.S.R.MURTHY, Advocate

4-2-133, Kuchivari Street,

పిఠాపురం, Near SBI, Pithapuram - 533450

ది. 29-09-2024 E.G.Dt., Cell: 98480 06149

సర్కారీ బడి.. ఎలాగుందో చూడు..!

గండేపల్లి (జగ్గంపేట) న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో విద్య ఎంత అవసరమో విద్యార్థులకు మౌలిక వసతులు అంతే ముఖ్యం. బడి అవరణ చెత్తచెదారం చినుకుపడితే చిత్తడిమయంగా ఉంటోంది.

చిత్తడిగా మారిన జగ్గంపేట జడ్పీ పాఠశాల ఆవరణ

చినుకు పడితే ప్రాంగణం అస్తవ్యస్తమే

జగ్గంపేట సెంటర్‌కు అనుకుని ఉన్న జడ్పీపాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు విద్యార్థినులు 528, విద్యార్థులు 532 మొత్తంగా 1060 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీరికి విద్యతో పాటు శారీరక, మానసిక పెరుగుదలకు క్రీడలూ ముఖ్యం. అయితే చిన్నపాటి చినుకుపడితే ప్రాంగణం వర్షపు నీరు నిల్వ ఉండి చిత్తడిగా మారు